విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



గురువారం 31, జులై 2025 | 4 పేజీలు

నేడు మందకృష్ణ మాదిగ కందుకూరుకు రాక



విశాలాంధ్ర-కందుకూరు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జాతి కోసం జరిగే పోరాటంలో తన వంతు పాత్ర పోషించి,వర్గీకరణ ఫలాలను జాతికి అందించడంలో కందుకూరు నియోజకవర్గంలో కీలక పాత్ర పోషించిన సూరపోగు శ్యామ్ మాదిగ మరణించడం మనకందరికీ తెలిసిందే. వారి మరణం మాదిగ జాతికి, మన అందరికీ తీరని లోటని ఈ సందర్భంగా తెలియజేస్తూ వారి కుటుంబాన్ని పరామర్శించడానికి మందకృష్ణ మాదిగ మధ్యాహ్నం 12.00 గంటల కు కందుకూరు విచ్చేయు చున్నారు. నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎం.ఇ. ఎఫ్, అనుబంధ సంఘాల మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు అభిమానులకు అందరకు తెలియజేయడమైనది. సామాజిక ఉద్యమ అభినందనలతో. కందుకూరు నియోజకవర్గ బాధ్యులు గౌడ పేరు కాంతారావు ఒక ప్రకటనలో తెలియజేశారు

ఆధునిక టెక్నాలజీ ఆసరాగా రైతుకు లాభదాయకంగా తయారు చేయడమే లక్ష్యం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఆధునిక టెక్నాలజీఆసరాగా వ్యవసాయాన్ని రైతుకు లాభదాయకంగా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ కోరారు.బుధవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో అగ్రిస్టాక్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా తీసుకువచ్చేనూతన వ్యవసాయ మార్పులపై వ్యవసాయఅధికారులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్రిస్టాక్ అనేది రైతు రిజిస్ట్రీ, జియో-రిఫరెన్స్ విలేజ్ మ్యాప్స్ క్రాప్ సోన్ రిజిస్ట్రీతో సహా ముఖ్యమైన వ్యవసాయ డేటాసెట్‌లను ఏకీకృతం చేసే సమాఖ్య అని అన్నారు. ఈ డేటాసెట్‌లు యూనిఫైడ్ ఫార్మర్ సర్వీస్ ఇంటర్‌ఫేస్ ద్వారా ఏకీకృతం చేయబడ తాయని, బ్యాంకులు, బీమా సంస్థలు, వ్యవసాయ సాంకేతిక సంస్థలు, ప్రభుత్వ విభాగాలతో సహా వాటాదారుల మధ్య సజావుగా డేటా భాగస్వామ్యాన్ని అనుమతిస్తుందన్నారు. అదేవిధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరివర్తన సామర్థ్యాన్ని అందిస్తుందని, బహుభాషా చాట్‌బాట్‌లు, ప్రెసిషన్ ఫార్మింగ్ టూల్స్, రియల్-టైమ్ అనలిటిక్స్, ఇమేజ్-బేస్డ్ పెస్ట్ మరియు డిసీజ్ డయాగ్నస్టిక్స్ వంటి అప్లికేషన్లు వ్యవసాయ పద్ధతులను విప్లవాత్మకంగా మార్చగలవని తెలిపారు. ఈ రెండింటి కలయికతో దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు ఉపయోగపడే సమస్త సమాచారంతో కూడిన సరికొత్త మొబైల్ ఇంటర్ఫేస్ ఎపిఎఐయంఎస్ పేరుతో ఆవిష్కరించారన్నారు. ఇందులో ఇప్పటికే రైతులకు అందజేస్తున్న సేవలతోపాటు, పంటల ఫోటోలు మ్యాప్ చేయడం ద్వారా పంటకు సంబంధించిన తెగుళ్ల సమాచారం,అందుకు ఉపయోగిం చాల్సిన పిచికారి మందుల సమాచారం రైతులు నేరుగా తెలుసుకోవచ్చు నన్నారు. తద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచుకోవడమే గాక మార్కెటింగ్ సదుపాయాలు కూడా విస్తృతపరచుకోవచ్చునని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలవడమే కాకుండా, ఆహార భద్రత, ఉపాధి మరియు జీవనోపాధిని నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యవసాయంలో ఆధునిక టెక్నాలజీను మేళవించి వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా తయారు చేయటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, జిల్లా హార్టికల్చర్ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా కోపరేటివ్ అధికారి గుర్రప్ప మార్కెటింగ్ ఏడి అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : జిల్లాలో ప్రాధాన్యత ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆయాశాఖల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ వారి చాంబర్‌లో జిల్లాలో పురోగతిలో ఉన్న రహదారులు, బ్రిడ్జి నిర్మాణాలు, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ అభివృద్ధిపనులు, భూసేకరణ, జల్‌జీవన్‌మిషన్ పనులపై ఆయాశాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్‌శాఖల అధికారులందరూ తమ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు సమీక్షించి పనులు వేగంగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు. తమ శాఖ పరిధిలో జరుగుతున్న ప్రతి పనికి సంబంధించి ఎంబుక్ చేసిన ఒక నెలలోపు బిల్లులు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. పురోగతిలో వున్న ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ రహదారులు, బ్రిడ్జిలను నిర్దేశిత లక్ష్యంలోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాంట్రాక్టర్లు పనుల్లో జాప్యం చేయకుండా వారికి బిల్లులు సకాలంలో చెల్లించేందుకు బిల్లులు పెండింగ్ లేకుండా అప్‌లోడ్ చేయాలన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి సాగునీటి కాలువల మరమ్మతులు, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్న కలెక్టర్, భూసేకరణకు సంబంధించిన పరిహారం కూడా త్వరగా చెల్లించాలన్నారు. పెండింగ్‌లో వున్న పిహెచ్‌సి భవనాలు, గురుకుల పాఠశాలలు, కెజిబివి విద్యాలయాల భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతినెలా ఇంజనీరింగ్ పనుల పురోగతిపై సమీక్షిస్తానని, సమావేశానికి అధికారులందరూ సమగ్ర వివరాలతో హాజరుకావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సోమశిల, తెలుగుగంగ, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈలు వెంకట రమణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, దేశ్‌నాయక్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మంచి చేయాలనుకుంటే నిందలు మోపుతున్నారు: ఎంపీ వేమిరెడ్డి

- నిస్వార్థంగా సేవ చేయాలనుకునే నాకు అవినీతి మరకలు అంటిస్తున్నారు...?
- క్వార్ట్జ్ విషయంలో వస్తున్న ఆరోపణలకు స్పష్టత ఇచ్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
- నీతి నిజాయతీలకు కట్టుబడి కంపెనీ పెట్టాలని భావించాం
- యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనుకున్నాం
- నేను ఏర్పాటు చేసిన రెండు కంపెనీల ద్వారా ఎక్స్‌పోర్ట్ చేసింది కేవలం 19 వేల టన్నులే
- కానీ నేను అక్రమాలు చేశానంటూ విపరీతంగా ఆరోపణలు చేస్తున్నారు
- నన్ను టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు చేస్తున్నారు
- నా వ్యాపారంలో ఉన్న టర్నోవర్ ఎంత.. క్వార్ట్జ్ ఎంత?
- రాజకీయాల్లోకి రాకముందు నుంచే ప్రజా సేవ చేస్తున్నాం
- క్వార్ట్జ్ బిజినెస్‌ను వదిలేస్తున్నా ఎవరైనా ముందుకు వస్తే తప్పకుండా సహకరిస్తాం
- 2023-2024 మధ్య 9 లక్షల 60 వేల టన్నుల క్వార్ట్జ్ ఎక్స్‌పోర్ట్ చేశారు
- 2024-25 మధ్య 96 కంపెనీల ద్వారా ఎక్స్‌పోర్ట్ అయింది 1లక్ష 60 వేల టన్నులు మాత్రమే

విశాలాంధ్ర- నెల్లూరు బ్యూరో: క్వార్ట్జ్ ఎక్స్‌పోర్ట్స్ విషయంలో తప్పుడు ప్రచారాలపై నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు క్లారిటీ ఇచ్చారు. అన్ని విషయాలపై స్పష్టత ఇస్తూ.. తనపై అనవసరంగా తప్పుడు ప్రచారాలను కొట్టిపారేశారు. తాను నీతి నిజాయతీలకు కట్టుబడి వ్యాపారాలు చేసే వ్యక్తినని, ఒక సదుద్దేశంతో కంపెనీ పెట్టాలని భావించానని, రాజకీయాల్లోకి వచ్చి సేవ చేస్తుంటే తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు బాధిస్తున్నాయని చెప్పారు. 19 వేల టన్నులను ఎక్స్‌పోర్ట్ చేస్తే తాను కోట్లు కొట్టగొట్టానని ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. తన వ్యాపారంలో వస్తున్న టర్నోవర్ ఎంత.. క్వార్ట్జ్ ఎంత అని ప్రశ్నించారు. అనేక ఆరోపణలపై ఆయన క్లారిటీ ఇచ్చారు.

నా వ్యాపారం టర్నోవర్ ఎంత.. క్వార్ట్జ్ ఎంత.

క్వార్ట్జ్ వ్యవహారంలో తాను కోట్లు కొల్లకొడుతున్నారంటూ చేస్తున్న విమర్శలకు ఆయన కొట్టిపడేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జులా -2024 నుంచి జూన్ 2025 మధ్య 96 కంపెనీల ద్వారా చైనాకు చెన్నై పోర్టు ద్వారా 160604 టన్నులు ఎక్స్‌పోర్ట్ అయితే.. తాను ఏర్పాటు చేసిన కంపెనీలు ఫినీ క్వార్ట్జ్, లక్ష్మీ క్వార్ట్జ్ శాండ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల ద్వారా 19608 వేల టన్నులు ఎక్స్‌పోర్ట్స్ చేసినట్లు వివరించారు. ఈ 19 వేల టన్నులతో తాను సంపాదించింది ఏమిటని ఆయన ప్రశ్నించారు. గతంలో జనవరి 2023 నుంచి జూన్ 2024 మధ్య ఇదే పోర్టు ద్వారా ఎక్స్‌పోర్ట్ చేసింది అక్షరాలా 967186 వేల టన్నులని ఆయన వివరించారు. చెత్తా చెదారాన్నంతా ఎక్స్‌పోర్ట్ చేయడం వల్ల చైనా కంపెనీలు మూత పడే పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు.

యువతకు ఉద్యోగాలు కల్పిద్దామనుకున్నాం

కూటమి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా తాను క్వార్ట్జ్ కు సంబంధించి కంపెనీ పెట్టాలని

జన సమీకరణకు అనుమతులు లేవు: ఎస్సై

విశాలాంధ్ర-నెల్లూరు: తోటపల్లి గూడూరు మండలంలో నేడు జరగనున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు జన సమీకరణకు అనుమతులు లేవని ఎస్సై వీరేంద్ర బాబు తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశం నిర్వహిస్తూ వైసిపి నాయకులు జన సమీకరణ చేయడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు,ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం,చేయరాదని తెలిపారు. గుంపులుగా వెళ్లడం కుదరదని తెలిపారు. వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయకూడదని చెప్పారు. పై నిబంధనలు ప్రజల దృష్టిలో ఉంచుకొని పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు.

జిల్లా పర్యటనకొస్తున్న నేతకు ఘన స్వాగతం చెప్పండి

బుర్రా.మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర- కందుకూరు : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు విచ్చేస్తున్న మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఘన స్వాగతం పలకాలని మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ బుర్రా మధుసూదన్ యాదవ్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు మాజీ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి గారితో ములాఖత్ కు, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కుటుంబ పరామర్శకు విచ్చేస్తున్న అధినేతకు స్వాగత సుమాంజలి పలికేందుకు సన్నద్ధం చేస్తూ మండల పార్టీ మరియు పట్టణ పార్టీ అధ్యక్షులతో పార్టీ కార్యాలయంలో సమావేశమై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు అనుములు లక్ష్మీనరసింహం లింగసముద్రం అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్ రెడ్డి గుడ్లూరు అధ్యక్షులు కాపులూరి కృష్ణ ఉలవపాడు మండల అధ్యక్షులు నస్నం పోతురాజు, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర.రమేష్, కందుకూరు పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ జిల్లా నాయకులు తోకల కొండయ్య, చీమల వెంకటరాజా, ముప్పవరపు కిషోర్, బిల్లా రమణయ్య, రాష్ట్ర నాయకులు గణేశం గంగిరెడ్డి, చెరుకూరు బ్రహ్మయ్య, నియోజకవర్గ నాయకులు నల్లమోతు చంద్రమౌళి ,అమరనాథరెడ్డి, యరమల నాగభూషణం, ఉచ్చులూరి రవీంద్ర, పులి రమేష రేణమాల.అయ్యన్న, ఎడ్ల మాధవరెడ్డి, తల్లపునేని గోపి, షేక్ రహీం, షేక్ దస్తగిరి భాష, మల్లె వేణుగోపాల్, కాపులూరి మధుసూదన్, అప్పన బోయిన రాజేష్, బద్దిపూడి జయరావు, ఈర్ల.వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ వెంకట్రావు, పసుపులేటి.వెంకటేష్, జంగిలి ఇశ్రాయేలు,జిల్లెలమూడి కోటేశ్వరరావు తదితరులు

రావుల ఉత్తరక్రియలకు హాజరైన టిడిపి నేతలు

విశాలాంధ్ర:-మనుబోలు : మండల కేంద్రమైన మనుబోలు సీనియర్ టిడిపి నేత రావుల అంకయ్య గౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే, ఈ నేపథ్యంలో ఆయన ఉత్తర క్రియలను కోదండరాంపురం లోని ఆయన నివాసంలో బుధవారం నిర్వహించారు. ఆయన ఉత్తర క్రియలకు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున టిడిపి నేతలు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో పచ్చిపాల రామిరెడ్డి, రమేష్ రెడ్డి, దండు శేఖర్ రెడ్డి, రాయపాటి కిరణ్, అమీర్ భాష, శివుడు రాజా గౌడ్ ,సాని వెంకట రమణయ్య ,చల్ల గిరి ప్రసాద్ ,ఎల్ ఎన్ పురం సర్పంచ్ సునీల్, కిష్టమ నాయుడు, మురళి నాయుడు, ఏ కుల సురేష్ ,నూనె లక్ష్మయ్య, సుధీర్, బోలా శీను, తదితరులు ఉన్నారు.

బీద, దుగ్గలను కలసిన చల్లగిరి

విశాలాంధ్ర - మనుబోలు: రాష్ట్ర బీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాజీ శాలివాహన రాష్ట్ర అధ్యక్షుడు దుగ్గల నాగేంద్ర ను బుధవారం నెల్లూరులోని బీద కార్యాలయంలో టిడిపి జిల్లా శాలివాహన ప్రధాన కార్యదర్శి చల్లగిరి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించారు. ఆయనతోపాటు మనుబోలు బెజవాడ ఆదిశేషయ్య, మాచర్ల మధు, జిల్లా శాలివాహనం అధ్యక్షుడు చల్ల గిరి ప్రసాద్, కోసూరు ప్రసాద్, సుబ్బయ్య, శ్రీధర్, రవి, తదితరులు నాయకులు కలిశారు.

జగన్ పర్యటనకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆగ్రహం.

మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి

విశాలాంధ్ర-కావలి : జగన్ పర్యటనకు అడ్డంకులు సృష్టిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధిని పక్కనపెట్టి, తమ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. దెబ్బలు తిన్న వారిపైనే కేసులు నమోదు చేస్తున్నారని, నెల్లూరు జిల్లా ప్రశాంతమైన జిల్లా అని కాకాణి గోవర్ధన్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించి, కేసుల మీద కేసులు పీటీ వారెంట్లు ఇస్తున్నారని ప్రతాప్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.కొవ్వూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి జరిగిందని, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హెలిప్యాడ్‌కు అనుమతి నిరాకరించి, చిన్న రోడ్డు వద్ద అభద్రతా వాతావరణంలో పర్యటనకు అనుమతి ఇవ్వడం దారుణమని ఆయన పేర్కొన్నారు. జగన్‌ను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజలు లక్షలాదిగా జగన్‌ను చూసేందుకు వస్తారని, ఆయన ఒక జననేత అని తెలిపారు. గతంలో కందుకూరు పాదయాత్రలో జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ, జగన్ పట్టించుకుంటే ఇప్పుడు పాదయాత్రలు చేసేవారా అని ప్రశ్నించారు.కావలిలో చాలా మంది నాయకులు జగన్ పర్యటనకు వెళ్ళకూడదని నోటీసులు ఇస్తున్నారని, టీడీపీకి జగన్ అంటే భయమని స్పష్టం చేశారు. తమ పార్టీకి సంబంధించిన నాయకులకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల అభిమానాన్ని ఎవరూ ఆపలేరని ప్రతాప్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.కావలికి అనేక అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని అన్నారు. జగన్ హయాంలో హార్బర్ పూర్తి స్థాయిలో జరిగింది అని ఫిషింగ్ హార్బర్‌ను తాను ఇప్పటి ఎమ్మెల్యేకు కాంట్రాక్టు ఇచ్చానని, ఇప్పుడు చంద్రబాబు పూర్తి చేశాడు అని చెప్పుకోవడం దారుణమని విమర్శించారు. రైతుల కొరకు కాలువలు అభివృద్ధి చేయాలని సంగం బ్యారేజ్ కాలువ ద్వారా కావలి నియోజకవర్గంలో చిట్టచివరి ఎకరానికి నీరు వస్తుందని ఇలాంటి పనులు చేస్తే స్వాగతిస్తామన్నారు.గత ఐదు నెలలుగా పత్రికల్లో కావలి లో లే అవుట్ లకు అక్రమంగా టిప్పర్ తో మట్టి తరలిస్తున్నారని కథనాలు వస్తున్నాయని, ఎమ్మెల్యే కాపు కాస్తున్నారని లోపల మాత్రం మట్టి మాఫియా కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బుడంగుంటలో మట్టి మాఫియా నాయకుడు ఉన్నాడని ఆయన ద్వారా జరుగుతుంది అని అన్నారు ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, అధికారులు ఏమి చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. కావలిని అభివృద్ధి చేయాలని, అయితే అది అవినీతి రహితంగా ఉండాలని ప్రతాప్ రెడ్డి తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంక్షలుకు వైకాపా నేతలు ఖండన

విశాలాంధ్ర:-మనుబోలు : మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన దృష్ట్యా పోలీసులు ఆంక్షలు విధించడం ఎంతవరకు సమంజసమని వైకాపా నేతలు ఖండించారు. బుధవారం స్థానిక వైకాపా రాష్ట్ర నాయకులు దాసరి భాస్కర్ గౌడ్ నివాసంలో ప్రకటన విడుదల చేశారు అంశలతో మమ్మల్ని అడ్డుకున్న స్వచ్ఛందంగా వేలాదిమంది జగన్మోహన్ రెడ్డిని చూసేందుకు వస్తారని తెలిపారు. కేవలం రెడ్ బుక్ రాజ్యాంగం ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మన ఆంధ్ర రాష్ట్రంలో అమలవుతుందని విమర్శించారు. అధికారం శాశ్వతం కాదని తమకు మంచి రోజులు వస్తాయని కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు వస్తుందని అన్నారు. అంతకుముందు వైకాపా నాయకులకు జగన్ పర్యటనలో పాల్గొనకూడదని మనుబోలు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మనుబోలు మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్ రెడ్డి,స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దాసరి భాస్కర్ గౌడ్, ఎంపీపీ వజ్రమ్మ , ముంగర రవీంద్ర రెడ్డి ,సురపనేని కిషోర్ నాయుడు ,ఉచ్చూరు కమలాకర్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గం ఎస్టీ సెల్ కన్వీనర్ తుపాకుల గిరి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి నాయకులపై పోలీస్ ఆంక్షలు

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలో వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు కలువాయి పోలీసులు ఆంక్షలు విధించారు. మాజీ ముఖ్యమంత్రి నేడు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నీ జైల్లో పరామర్శించడానికి, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడి విషయంలో పరామర్శించడానికి నెల్లూరుకు రానున్న తరుణంలో భారీగా వైసిపి నాయకులు జిల్లా కేంద్రానికి వెళ్తారనే ఉద్దేశంతో బుధవారం పోలీసులు పత్రిక ప్రకటన విడుదల చేశారు. గుంపులుగా ఉండకూడదని, ర్యాలీలు చేయకూడదని మరియు ఫ్లెక్సీలు ప్రదర్శించరాదని ఆంక్షలు విధించారు. అయినప్పటికీ జనాదరణ కలిగిన జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పై అభిమానాన్ని ,ఎవరు ఆపలేరని వైసిపి కలువాయి మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, జడ్పిటిసి బి.అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.

మంచి చేయాలనుకుంటే

(మొదటి పేజీ తరువాయి) భావించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని, అందుకు అనుగుణంగా 400 కోట్ల వ్యయంతో కంపెనీ ఏర్పాటుకు చైనాకు ప్రత్యేక బృందాన్ని పంపించామన్నారు. తన కంపెనీల ద్వారా క్వార్ట్జ్‌ను చైనాలో క్రూసిబుల్స్ తయారీలో ఇన్నర్ లేయర్, ఔటర్ లేయర్ కు ఉపయోగకరంగా ఉంటుందా అని టెస్టింగ్ కోసం పంపామన్నారు. అయితే జిల్లాలో ఇలాంటి ఆరోపణల వల్ల ఇక కంపెనీ ఏర్పాటు ప్రయత్నాన్ని విరమించుకుంటున్నట్లు ప్రకటించారు. ఇకపై ఈ విషయంలో తనపై ఆరోపణలు చేస్తే వాళ్ల ఖర్మకు వదిలేస్తున్నానన్నారు. తాను నీతి నిజాయతీలకు కట్టుబడి వ్యాపారాలు చేసే వ్యక్తినని స్పష్టం చేశారు. ఎవరైనా ముందుకు వస్తే తప్పకుండా తన మద్దతు ఉంటుందని ప్రకటించారు.

సొంత డబ్బుతో సేవా కార్యక్రమాలు

తాను రాజకీయాల్లోకి రాకముందు నుంచే జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, ఇటీవల తన సొంత నిధులు తెచ్చి దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు అందించినట్లు చెప్పారు. అలాగే త్వరలోనే విపిఆర్ నేత్ర అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, దాని ద్వారా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి చూపును తెప్పిస్తామని స్పష్టం చేశారు. కానీ తాను ఇంత చేస్తున్నా.. తనను డీఫేమ్ చేయాలని చూస్తూ.. అనవసర ఆరోపణలు చేయడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. సీఎస్ఆర్ ఫండ్ అనేది కూడా సొంత నిధులేనని, సీఎస్ఆర్ నిధుల ద్వారా ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు.

ఎవరైనా ముందుకు వస్తే సహరిస్తాం

క్వార్ట్జ్ కంపెనీ అనేది మంచిదని, దాని ద్వారా ఎంతో భవిష్యత్తు ఉంటుందని వివరించారు. ఎవరైనా జిల్లా నుంచి గాని, ఇతర జిల్లాల నుంచి గాని ముందుకు వస్తే తప్పకుండా సహకరిస్తానన్నారు. సోలార్ ప్యానెల్స్ తయారీకి క్వార్ట్జ్ ఎంతో ముఖ్యమని, ఇండోసోల్ సోలార్ కంపెనీ కూడా ఎంతో మంచిదని చెప్పారు. చైనాలో 100 ఫ్యాక్టరీలు ఉన్నాయని, అయితే క్వాలిటీ లేని మెటీరియల్ పంపడం వల్ల అక్కడ సిస్టమ్ చెడిపోయిందన్నారు. ఈ ఆరోపణలు భరించలేక తానుగా క్వార్ట్జ్ వ్యాపారాన్ని క్లోజ్ చేస్తున్నానని, ఇకపై ఎవరైనా తనపై ఆరోపణలు చేస్తే ఆ దేవుడే చూసుకుంటాడని తేల్చి చెప్పారు.

జగన్ పర్యటనలో ఆంక్షలు ఉల్లంఘించిన వారిపై చర్యలు:సిఐ

విశాలాంధ్ర-కందుకూరు : మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా నెల్లూరు పోలీస్ వారు విధించిన ఆంక్షలను, ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని, కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తెలియపరిచినారు. 31వతేది గురువారం మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన సందర్భంగా కందుకూరు సర్కిల్ ప్రాంతంలోని కందుకూరు మండలం మరియు ఉలవపాడు మండలం లోని ప్రజలకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు పోలీస్ వారి హెచ్చరిక ప్రజలు గుంపులు గుంపులుగా వెళ్ళటం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయటం, వివాదాస్పద ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసిన, పర్యటనకు జన సమీకరణ చేసి ప్రైవేటు ట్రావెల్స్ ద్వారా జనాన్ని తరలించటం చేసిన అలాగే ప్రజలు ర్యాలీగా నెల్లూరుకి బయలుదేరిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గుండెమడుగుల దేవదానం - సుశీలమ్మ దంపతుల కుమార్తె హిమబిందు వివాహం బుధవారం గుడ్లూరులో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, తిరివీధి ప్రసాద్, బుర్ల శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నెకు చెందిన టీడీపీ నాయకుడు మోర్ల తిరుపతి స్వామి తల్లి మోర్ల రత్తమ్మ ఉత్తరక్రియల కార్యక్రమం బుధవారం వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి పాల్గొని రత్తమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కావలి పట్టణం 20వ వార్డు కచ్చేరిమిట్టకు చెందిన చెన్నంశెట్టి పెద పెంచలయ్య ఉత్తర క్రియల కార్యక్రమం వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి పాల్గొని పెద పెంచలయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కావలి పట్టణం చౌదరిపాలెంకు చెందిన కొంపల్లి వెంకటేశ్వర్లు ఉత్తర క్రియల కార్యక్రమం చౌదరపాలెం లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి పాల్గొని వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు పొందవచ్చు నని ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి రైతులకు సూచించారు. బుధవారం పొలం పిలొస్తుంది కార్యక్రమం మండలంలోని పోకూరు, బడేవారిపాలెం రైతుసేవ కేంద్రాలలో ఉద్యానవన అధికారి జ్యోతి ఆధ్వర్యం లో నిర్వహించారు. పండ్ల తోటలలో చీడ పీడల నివారణ, అధిక దిగుబడులకు యాజమాన్య పద్ధతులు గురించి రైతులకి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వారు అందిస్తున్న వివిధ ఉద్యాన మరియు వ్యవసాయ పథకాల గుర్చి వివరించారు. పండ్లతోటలు, కూర గాయల తోటలను మరియు ఇతర వ్యవసాయ పంటలకు ఈ పంటలో నమోదు చేసుకోవలసిందిగా తెలియజే శారు. కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది చరణ్ సాయి అక్రిన్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ కావలి శాఖ ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర-కావలి : శ్రీపొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాల నందు జూలై 30 బుధవారం రెడ్ క్రాస్ కావలి శాఖ ఆధ్వర్యం లో 10 ఆంధ్ర నావెల్ యూనిట్ ఎన్.సి.సి క్యాడెట్స్ కి రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి తన బ్లడ్ గ్రూప్ ను ఖచ్చితంగా తెలుసుకొని ఉండాలని,రక్తములో గ్రూప్ ల విభజన,వాటి వాటికి ఏమి పేర్లు ఉన్నాయి,విశ్వ దాత,విశ్వగ్రహీత,అరుదు అయిన గ్రూపు ల గురించి చక్క గా వివరించారు. ఎన్.సి.సి ఆఫీసర్ టి. కొండారెడ్డి మాట్లాడుతూ ప్రతీ సారి లాగే ఈ సారి కూడా యాభై మంది విద్యార్థులు ఎన్.సి.సి కి ఎంపిక కాబడ్డారని వాళ్ళ అందరికీ రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు చేపించాం అనీ,ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు బి.సరళ కుమారి, స్రుజన, వాసవి,జనార్ధన్ రెడ్డి,విజయభారతి, రెడ్ క్రాస్ సిబ్బంది సి. హెచ్ వెంకటేశ్వర్లు, జె.శేషమ్మ, ఐ.అనిల్ మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల పాఠశాలలో అక్రమ రవాణాపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర -కందుకూరు : కందుకూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో లో న్యాయ సేవల అధికారి ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్వారకా రాణి అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో న్యాయవాది పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ డబ్బుతో కానీ ఇతర ప్రయోజనాలను ఎరగా పెట్టి ప్రలొభపరుస్తూ అక్రమ రవాణా వ్యాపారం దోపిడి అక్రమ వ్యాపారం బెదిరించి గాని దౌర్జన్యంగా బలవంతంగా ఎత్తుకొని పోవుట చట్టపరంగా నేరమని రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 ప్రకారం మనుషుల క్రయ విక్రయాలు నిషేధమని ప్రతి పౌరులు గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉన్నారని భారతీయ న్యాయ సాహిత చట్టం సెక్షన్ 143 ప్రకారం మానవ అక్రమ రవాణా నేరమని అందుకు పది సంవత్సరాలు జైలు శిక్ష కలదని కోటేశ్వరరావు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎం అయ్యప్ప షేక్ జమీర్‌న్యాయవాదులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

కలుగోళ శాంభవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణంలోని కలుగోళ శాంభవి అమ్మవారిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు, పట్టణ నాయకులతో కలిసి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలుగోళ శాంభవి అమ్మవారి ప్రాంగణంలో శ్రావణమాసం సందర్భంగా ఆగష్టు 8వ తేదీ జరిగే సామూహిక వరలక్ష్మీ వ్రతం కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలోని చుట్టుపాళెం గ్రామం శుక్రవారం నుండి ఆదివారం వరకు జరు గు కార్యక్రమములు జరుగును. అగస్టు 3 వ తేది ఆదివారం ఉ 8.15 గంల నుండి 10.15 గంల లోపల శ్రీ సీతాలక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండరామ స్వామి వారి మరియు సీతల గమిడి రాళ్ళ నూతన విగ్రహ ప్రతిష్ఠ మహో త్సవము జరుగును.ఆగస్టుతేదీ 1వ తేది శుక్రవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచన ము,నాంది, ధీక్షబంధనము, కలశ స్థాపనములు,ఋత్విక్వరణము, పంచగ వ్యారాధన,మంగళహారతి తీర్ధ ప్రసాదలు.సాయంత్రం గణప తి పూజ,మృత్సంగ్రహణం, అం కురారోహణ, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, అఖండ దీపారాధన, నవగ్రహ పంచలోక పాలక అష్టది క్పాలక ఆవాహనము, జలాధివాస ము, మంగళహారతి, తీర్ధ ప్రసాద లు,అగస్టు 2 వ తేది ఉదయం : ప్రాతఃకాల గణపతి పూజ, వేద పారాయణము వాస్తు హోమము, అవాహిత హోమము, అధివాస హోమములు, క్షీరాధివాసము, చండీ హోమము, శనివారం రుద్రహోమములు, గ్రామోత్సవం, మంగళ హారతి, తీర్ధప్రసాద వితరణ.సాయంత్రం : గణపతి పూజ, వరుణ పూజ, (108 కలశాల ఆవాహనం) మహాస్నపనము, ప్రధాన అధివాస హోమములు, శ్రీ కోదండరామ స్వామి ప్రధాన హోమములు, ధాన్యాది వాసము, పుష్పాధి వాసము, శయ్యాధి వాసము, మంగళ హారతి తీర్ధ ప్రసాద వితరణ రాత్రి 10 గం.ఎలకు గమిడి రాళ్ళ ప్రతిష్ఠామహో త్సవ ములు జరుగును.తేది 3-08-2025 ఉదయం : ప్రాతఃకాల గణపతి పూజ, వేద పారాయణము గర్త పూజ, యంత్ర ప్రతిష్ఠ, రత్న న్యాసము, నూతన విగ్రహ ప్రతిష్ఠ, బింబ కళాన్యాసము, కుంభాభిషే కము, ఆదివారం బలి ప్రధానము, జ్వాలా దర్శనం, పూర్ణాహుతి, సర్వ దర్శనము, శాంతి కళ్యాణము, మంగళ హారతి, తీర్ధ ప్రసాద వితర ణ. ఉదయం 11 గం? లకు శాంతి కళ్యాణం జరుగును. రాత్రికి గ్రామో త్సవం జరుగును. 1,2,3వ తేదిలలో మధ్యాహ్నం మరియు రాత్రి పూట అన్నదాన కార్యక్రము జరుగును కావున యావన్మంది భక్తులు పై కార్యక్రములో పాల్గొని శ్రీ కోదండ రామ స్వామి కృపా కటాక్షములు పొందగలరని ప్రార్ధించుచున్నము.

ఆడ మగ శిశువుల మధ్య వివక్షత వద్దు

విశాలాంధ్ర-కావలి : డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి పాతవూరులోని మూడు అంగనవాడీ కేంద్రాలలో లింగ వివక్షత, భ్రూణ హత్యలు,రక్తహీనత, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం జరిగింది .ఈసందర్భంగా డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ ఆడపిల్ల మహాలక్ష్మీ అని,ఆడ మగ శిశువుల మధ్య వివక్షత వద్దని,ఇద్దరిని సమానంగా చూడాలని, ఇద్దరిని చదివించాలని తెలిపారు. భ్రూణ హత్యలు వుండరాదని, ఆడ శిశువులు లేకపోతే జాతి మనుగడే లేదని తెల్పారు. గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటూ రక్తహీనతను అధిక మించాలన్నారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ వారు రక్తహీనతను అధికమిం చడా నికి ఐరన్ పోలిక్ సిరప్ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, లోక అదాలత్ సభ్యుడు యం.మాలకొండారెడ్డి, అంగనవాడీ టీచర్లు రమణమ్మ ,జ్యోతి,సర్తాజ్, మహిళా సంరక్షణ కార్యదర్శి రేవతి, గర్భవతులు , బాలింతలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో వరలక్ష్మీ వ్రతం ఆఫర్లు

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : నెల్లూరులోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో వరలక్ష్మీ వ్రతం ఆఫర్లు ప్రకటించారు. అన్ని బంగారు, అన్ కట్ డైమండ్స్ పై 30% తరుగు చార్జి మినహాయింపు ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 8వ తేదీ వరకు ఈ ఆఫర్లు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు వివరించారు

అగ్ని ప్రమాదం జరిగిన థియేటర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణంలోని స్రవంతి సినిమా థియేటర్ లో బుధవారం అగ్నిప్రమాదం జరిగింది. థియేటర్ లో కొన్ని ఆధునీకరణ పనులు చేస్తుండగా ప్రమాదం సంభవించింది. భారీగా మంటలు ఎగసి పడటంతో ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి థియేటర్ ను పరిశీలించారు. పెను ప్రమాదం జరగకుండా మంటలను అదుపులోకి తీసుకొని వచ్చిన అగ్నిమాపక సిబ్బందిని ఆయన అభినందించారు.

నగరంలోని వైసీపీ నేతలకు పోలీసుల నోటీసులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : మాజీ ముఖ్యమంత్రి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనపై అడుగడుగు ఆంక్షలలో భాగంగా జిల్లా పోలీస్ యంత్రాంగంఆపార్టీ నాయకులకు నోటీసులు జారీ చేయటమే కాక ప్రతి మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో సంబంధిత పోలీస్ అధికారులచే జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటన కేవలం కేంద్ర కారాగారంలో ఉన్నటువంటి మాజీ మంత్రి ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డినిపరామర్శించడంఅదేవిధంగా మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నీ వారి నివాసంలో పరామర్శించడం ఈ రెండు కార్యక్రమాలకు మాత్రమే ఆ పార్టీ నాయకత్వం పోలీసుల నుంచి అనుమతి కోరిందని కేవలం ఆ కార్యక్రమాలు తప్ప ఎటువంటిబహిరంగ సభలు, సమావేశాలు రోడ్ షోలు బైక్ లో ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతులు లేవని కనుక ఎవరైనా అటువంటి చర్యలు చేపట్టిన వారిపైపోలీస్లు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అదే విధంగా నెల్లూరు నగరంలో పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉన్నందున ఎటువంటి ప్రదర్శనలు గాని బహిరంగ సభలు గానీ సమావేశాలు కానీ నిర్వహించడం రాదని హెచ్చరిస్తూ అలా కాకుండా నిర్వహించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కనుక ప్రజలంతా కూడా ఈ విషయాన్ని గమనించాలని పోలీస్ అధికారులు విస్తృతంగా ఆంక్షలు ఉన్నాయని నిర్దేశిత నిబంధనల ప్రకారమే జరగాలంటూ పోలీసు అధికారులు ఆంక్షలను వివరిస్తు వీడియోలను సామాజిక మధ్యమాల ద్వారా తెలుపుతున్నారు. అలాగే శాసన మండలిసభ్యులు జిల్లా పార్టీ కార్యని ర్వాహక అధ్యక్షులు పి చంద్రశేఖర్ రెడ్డికి,మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి, వైయస్సార్సీపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఊట్టుకరు నాగార్జునకు, ఇప్పటికే పోలీసులు నోటీస్లు వారి నివాసంలో జారీ చేశారు.జిల్లాలోని కొన్ని పోలీస్ స్టేషన అధికారులు నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని ప్రకటించారు. ఏది ఏమైనా నెల్లూరు లో జరిగే జగన్మోహన్ రెడ్డి పర్యటనఎలా సాగుతుందో.చూడాలి.

అక్రమ కట్టడం కూల్చివేత కు రంగం సిద్ధం

తహశీల్దార్‌కు నివేదిక అందజేసిన ఇరిగేషన్ ఏ ఈ ఈ హరికృష్ణ

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-కలువాయి: అక్రమ కట్టడాన్ని నిలిపివేస్తున్నట్లు కలు వాయి మండలం వేరుబొట్ల పల్లి గ్రామంలో వాగు పోరంబోకు భూమిలో చెక్ డ్యామ్ కు అడ్డంగా నిర్మిస్తున్న 200 అంకణాల అక్రమ నిర్మాణాన్ని ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులు మరొకసారి అడ్డుకున్నారు. తొలత గ్రామ రెవెన్యూ అధికారి జయరామయ్య, ఆర్ ఐ సునీల్ వాగు పోరంబోకు భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని తొలత నిలిపివేశారు. మరల నిర్మాణ పనులు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించిన గ్రామ రెవెన్యూ అధికారి చేతివాటం ప్రదర్శించడంతో మరల వాగు పోరంబోకు భూమి లో మరలా నిర్మాణ పనులు చేపట్టిన తరుణంలో మంగళవారం ఆగని అక్రమ నిర్మాణం ప్రచురితమైన కథనం పాఠకులకు విధితమే. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆనంద్ వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అందులో భాగంగా బుధవారం కలువాయి ఇరిగేషన్ ఏ ఈ ఈ హరికృష్ణ, గ్రామ రెవెన్యూ అధికారి అక్రమ నిర్మాణ కట్టడాన్ని ఆపి నోటీసులు అందించారు. అనంతరం ఇరిగేషన్ ఏ ఈ ఈ హరికృష్ణ మండల తాసిల్దార్‌కు అక్రమ కట్టడాన్ని తొలగించవలసిందిగా , ప్రభుత్వ భూములు పరిరక్షించ వలసిందిగా నివేదిక అందజేశారు. విశాలాంధ్ర కథనానికి గ్రామస్తులు సైతం కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ఆర్ఐ నెల్లూరులో కాపురం ఉంటూ గ్రామ స్థాయిలో ప్రభుత్వ వాగు పోరంబోకు స్థలంలో దర్జా గా అక్రమ నిర్మాణం చేపడుతుంటే ఇన్ని రోజులు గ్రామ రెవెన్యూ అధికారి హస్తం ఉన్న ట్లు వారు తెలిపారు. గతంలో చౌటుపల్లి రిజర్వాయర్ సంబంధించి జెన్యూన్ సర్టిఫికెట్ల అవకతవకల విషయంలో గ్రామ రెవెన్యూ అధికారిగా సస్పెండ్ అయిన వ్యక్తి తిరిగి మరల ఇదే గ్రామంలో పోస్టింగ్ తెచ్చుకోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూములు కాపాడాలని , మరలా ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు.

రాయితీలతో అక్రమ లేవుట్స్ క్రమబద్ధీకరణకు అవకాశం : నుడా చైర్మన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : అక్రమ లేఔట్లను, ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు కూటమి ప్రభుత్వం మంచి అవకాశాన్ని ఇచ్చిందని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. తన ఛాంబర్ లో ఆయన అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.జూన్ 30లోపు లేవుట్స్ కి, ప్లాట్స్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత వైసిపి హయాంలో నుడా పరిధిలో అనధికారిక లేఅట్లు పుట్టగొడుగుల వెలిశాయని మండిపడ్డారు. వాటికి అనుమతులు లేకపోవడంతో అందులో ప్లాట్లు కొన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. వారి ఇబ్బందులను మంత్రి పొంగూరు నారాయణ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ఈ క్రమబద్ధీకరణ కోసం ఈనెల 26 నుంచి 90 రోజుల లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ 2020లో దరఖాస్తు చేయని వారు మాత్రమే ఇందులో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇదంతా పూర్తిగా ఆన్లైన్ ద్వారానే జరుగుతుందనిప్లాట్ కు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను ఆన్లైన్ ద్వారా అప్లోడ్ చేస్తే వాటికి అధికారులు అనుమతులు ఇస్తారని స్పష్టం చేశారు. ప్లాట్ సైజు మరియు భూమి విలువ ఆధారంగా చార్జీలు ఉంటాయన్నారు. 45 రోజుల్లో మొత్తం చెల్లిస్తే 10 శాతం రాయితీ ఇస్తున్నట్లు వివరించారు. 45-90 రోజుల్లో చెల్లిస్తే 5శాతం రాయితీ ఇస్తామన్నారు.ఒకవేళ ఓపెన్ స్పేస్ అందుబాటులో లేకపోతే 50% రాయితీతో భూమి విలువ పై 14 శాతం చార్జీలు ఉంటాయని, దరఖాస్తు చేసుకునే సమయంలోనే 10వేలు లేదంటే 50% ఫీజు చెల్లించాలని తెలిపారు. లేఅవుట్లు ప్లాట్లు క్రమబద్ధీకరణ చేసుకోవడం ద్వారా చట్టపరమైన అనుమతులు వస్తాయన్నారు. ఇల్లు కట్టుకునేందుకు అవసరమైన కరెంటు, వాటర్, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించడం సాధ్యమవుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోటంరెడ్డి పిలుపునిచ్చారు.

మహిళలకు క్యాన్సర్లపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : 45 ఏళ్లు దాటిన మహిళలకు సోకే జన నేంద్రియ కేన్సర్లను ముందుగానే గుర్తించి వారికి సరైన చికిత్స అందించి,సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించేందుకు నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో " ఎండ్ - ఓ చెక్ " పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ తెలియజేశారు. బుధవారం నెల్లూరు అపోలో హాస్పిటల్ లో ఆ కార్యక్రమాన్ని సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ జీవివి ప్రసాద్ రెడ్డి, ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ హరిత, యూనిట్ హెడ్ బాలరాజుతో కలిసి డాక్టర్ శ్రీరామ్ సతీష్ ప్రారంభించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో అంకాలజీ వైద్య బృందంతోకలిసి ఆయన మాట్లాడారు.అండాశయగర్భాశయక్యాన్సర్లు మహిళలను ప్రభావితం చేసే మొదటి ఐదు క్యాన్సర్లలో కొనసాగుతున్నాయని చెప్పారు. భారతదేశంలో క్యాన్సర్ వ్యాధి నివారణకు అపోలో సంస్థ సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తుందని వెల్లడించారు. ఇందులో భాగంగా 45 ఏళ్లు దాటిన మహిళలకుసోకే జననేంద్రియక్యాన్సర్లు అయిన అండాశయ గర్భాశయ క్యాన్సర్ల నివారణకు "ఎండ్ - ఓ చెక్ " పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు డాక్టర్ శ్రీరామ్ సతీష్ పేర్కొన్నారు. భారతదేశంలోని అన్నీ అపోలో హాస్పిటల్స్ అపోలో క్యాన్సర్ హాస్పిటల్స్ లో ఈ కార్యక్రమం ప్రారంభమైందని అందులో భాగంగా నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో కూడా ప్రారంభించామన్నారు. " ఎండ్ - ఓ చెక్ " కార్యక్రమంలో భాగంగా 45 ఏళ్లు దాటిన మహిళలకు జన నేంద్రియ క్యాన్సర్లకు సంభందించిన ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తా మన్నారు. ప్రధానంగా రుతు క్రమం ఆగిపోయిన మహిళలకు అండాశయ, గర్భాశయ క్యాన్సర్లు సోకే ప్రమాదం ఉందని చెబుతూ వారు తప్పని సరిగా ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు.సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ జీవివి ప్రసాద్ రెడ్డి, ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ హరిత, యూనిట్ హెడ్ బాలరాజు మాట్లాడుతూ " ఎండ్ - ఓ చెక్ " కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం జననేంద్రియ క్యాన్సర్ల లక్షణాలను ముందుగానే గుర్తించి వారికి సరైన చికిత్స అందించి ఆరోగ్య వంతులుగా మార్చడమే అన్నారు. భారతదేశ వ్యాప్తంగా అపోలో సంస్థ 400 మందికి పైగా అంకాలజిస్టులు హై - ఎండ్ ప్రొఫెషనల్ అంకాలజీ థెరపీని పర్యవేక్షిస్తారన్నారు. అపోలో హాస్పిటల్స్ లో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అన్నీ రకాల క్యాన్సర్లకు వైద్య చికిత్సను అందిస్తున్నామని చెప్పారు. " ఎండ్ - ఓ చెక్ " కార్యక్రమం ద్వారా మహిళల జననేంద్రియ క్యాన్సర్లపై అవగాహన కల్పిం చడం, స్క్రీనింగ్ పరీక్షలను ప్రోత్సహించడం, సరైన చికిత్స అందించి మహిళా లోకానికి అపోలో సంస్థ అండగా నిలవడమే లక్ష్యమని నెల్లూరు అపోలో వైద్యులు వెల్లడించారు.

డైలీవేజ్ కార్మికులకు వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర-కావలి : కావలి పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కావలి మునిసిపాలిటీ డైలీవేజ్ కార్మికులకు వేతనం పెంచాలని మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేసిన మునిసిపల్ వర్క్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శి అదినారాయణ వేంకటేష్...డైలీవేజ్ కార్మికులు శ్రమ చేస్తున్న అందుకు తగ్గిన వేతనం ఇవ్వటం లేదని ప్రభుత్వాలు కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని డైలీవేజ్ కార్మికుల వేతనాలు పెరగటం లేదని ?రోజు రోజుకు నిత్యావసర ధరలు పెరుగుతున్నయని కావలి మునిసిపాలిటీ లో గత 2016 నుండి డైలివేజ్ వర్క్స్ ఇప్పటి వరకు కొనసాగుతున్నారని వారి నెలవారి వేతనం రూ 10 వేలు అని ఇటీవల కాలంలో 77 మునిసిపాలిటీలకుగాను శానిటరీ విభాగంలో కావలి పురపాలక సంఘం ము నిసిపాలిటికి 12 వ స్థానం దక్కింది ఈ స్థానం రావటానికి ప్రదానంగా పనిచేసిన డైలీవేజ్ పారిశుధ్యం కార్మికులు పెరిగిన ధరలకు అనుక్లులంగా నెల్లూరు జిల్లా డిస్ట్రిక్ట్ మినీమం వేజ్ కమీటి 2025 2026 దరలకు అనుక్లులంగా జిల్లా కలెక్టర్ జిఓ ప్రకారం ఎద్దైతే నిర్ణయించారో వారి వేతనం రూ 597 డైలీవేజ్ వర్క్స్ కు వేతనం అమలు జేయాలని కోరారు. ఈ కార్యక్రమనికి మున్సిపల్ వర్క్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లి అంకయ్య సిపిఐ నాయకులు దమ్ము దర్గాబాబు కె నాగరాజు పాల్గొన్నారు

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, టి.పి. గూడూరు, ఇందుకూరిపేట, వెంకటాచలం, పొదలకూరు, సంగం, కోవూరు, ఎ.ఎస్.పేట, ఆత్మకూరు, చేజర్ల, అనంతసాగరం, బుచ్చిరెడ్డిపాళెం, అల్లూరు, కొండాపురం, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు, గుడ్లూరు, సైదాపురం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332